**ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!**

- రేవంత్ తీరును తప్పుబడుతున్న రైతులు
- బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలంటూ స్పష్టం
- కరెంట్, ధరణిపై కాంగ్రెస్ అక్కసు
- వ్యవసాయన్ని భ్రష్టుపట్టించేలా వ్యాఖ్యలు

# నువ్వొద్దు.. నీ పాలనొద్దు

## విదేశాలకు వెళ్లిన వారు తిరిగొస్తున్నారు



ఒకప్పుడు చదువుకు తగ్గ ఉద్యోగం దేశంలో దొరకక మాలాంటి ఎంతో మంది విదేశాలకు వలస వెళ్లారు. కానీ ప్రస్తుతం మన తెలంగాణలోనే కోరిన ఉద్యోగం లభిస్తున్నది. ముఖ్యంగా ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలో కా వల్సిన కొలువు మన హైదరాబాద్‌లోనే దొరుకుతుం ది. నేను అమెరికాకు వెళ్లిన సమయంలో ఇక్కడ ఉద్యో గాలు దొరకడం చాలా కష్టంగా ఉండేది. కానీ ప్రస్తు తం పరిస్థితి మొత్తం మారిపోయింది. ముఖ్యం గా ఐటీ సెక్టార్‌లో హైదరాబాద్ ప్రపంచ దృష్టిని ఆకర్షి స్తోంది. అమెరికా, ఆస్ట్రేలియా దేశాలకు సమానంగా ఉద్యోగాలిచ్చే స్థాయిలో తెలంగాణ ఎదిగింది. తెలంగా ణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతో వ్యవసాయ రంగమే కాదు..అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించింది. విమా నం దిగి ఎయిర్‌పోర్టు నుంచి వస్తుంటే ఫ్లైఓవర్లు, ఇతర నిర్మాణాలు చూస్తుంటే మాటల్లో వర్ణించలేని ప్రగతి కనిపిస్తున్నది. ఇది మన హైదరాబాదేనా అన్న అనుమానం కలుగుతుంది. వ్యవసాయ రంగం విషయానికొస్తే రైతుబంధు, రైతుబీమాలు వారి జీవితా ల్లో వెలుగులు నింపాయి. పల్లెలు కూడా ఎంతో అభివృద్ధి సాధించాయి. మా గ్రామంలో కూడా ఎన్నో అభివృద్ధి పనులు చేశారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం ఎంతో పురోగతి సాధించింది. మళ్లీ ఈ ప్రభు త్వమే తప్పకుండా అధికారంలోకి వస్తుంది. 24గంటల కరెంట్ ఒక అద్భుతంగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే కరెంట్ కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురు చూసేవాళ్లం. కరెంట్ గురించి పట్టించుకున్న ప్రభుత్వాలు లేవు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ 24గంటలపాటు కరెంట్ ఇస్తుండటం ఊహించని పరి ణామం. 24గంటల కరెంట్ సాధ్యం కాదని అంటే కేసీఆర్ రైతులకు 24 గంటల పాటు ఉచిత కరెంట్ ఇచ్చి ఆదుకున్నాడు. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ వారు 3గంటల కరెంట్ చాలు, 10 హెచ్‌పీ మోటారు పెట్ట కుంటే చాలు అనడం విడ్డూరంగా ఉంది. 3గంటల కరెంట్ ఏ రైతుకు కూడా సరిపోదు.10 హెచ్‌పీ మోటార్లు అమర్చుకోవడం ఎవరికీ సాధ్యం కాదు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి..కేసీఆర్ సీఎం కావాలి.

**-భూజల భువనేశ్‌రెడ్డి, ఎన్ఆర్ఐ, గుమ్మడం, పెబ్బేరు మండలం**

## కాంగ్రెసొస్తే కాళరాత్రులే..



తెలంగాణ రాష్ట్రం వచ్చినాక సీఎం కేసీఆర్ 24గంటల కరెంటు తీసుకొచ్చి శానా మేలు చేసిండు. అప్పట్నుంచి పగటిపూటనే సేన్లకు నీళ్లు పెడ్తున్నం. రాత్రిపూట హాయిగా ఇంటికాడ పండుకుంటున్నం. గతంల కరెంటు సరిగ్గా ఉండక రాత్రిపూట సేన్లకు పోయి కరెంటు షాక్ తగిలి, విషపూరిత పురుగులు కుట్టి శానా మంది సచ్చిపోయిండ్రు. కుటుంబసభ్యులు కూడా రాతిపూట నిద్రాహారాలు మాని మాకోసం ఎదురు చూసేవారు. 24గంటల కరెంటు వచ్చినాక అందరి బాధలు తొలగినయ్. అవసరం ఉన్నప్పుడు పొలానికి నీళ్లు పెట్టుకుంటున్నం. గతంలో 3గంటలు, 7గంటల కరెంటుతో ఇబ్బందులకు గురయ్యాం. మూడుగంటల కరెంటు అనే మాట ఎంతవరకు కరెక్టో చెప్పినవారికే తెలియాలి. ఒకవేళ కాంగ్రెస్ వస్తే రైతులకు మళ్లీ కాళరాత్రులొస్తయ్.

**- హుస్సేన్, రైతు, సాసనూలు గ్రామం, ఎర్రవల్లి మండలం**

## 10హెచ్‌పీ మోటర్లతో సమస్యలే..



వ్యవసాయంలో ఇప్పటి వరకు 3,5 హెచ్‌పీ మోటర్లు మాత్రమే వాడుకలో ఉన్నాయి. 10హెచ్‌పీ మోటర్లు వాడితే నష్టాలే తప్పా లాభాలు లేవు. 10హెచ్‌పీ మోటర్లు వాడడం వల్ల మోటర్లు కాలడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు కూడా కాలిపోతాయి. ఈ మోటర్లతో విద్యుత్ వాడకం పెరిగి బోరుబావుల్లో కూడా నీరు ఇంకిపోతుంది. కాంగ్రెస్ నాయకులు వ్యవసాయంపై అవగాహన లేకుండా 10హెచ్‌పీ మోటర్లు వాడాలంటుండ్రు. వ్యవసాయంలో ఎక్కడ వాడుతున్నారో వారే చెప్పాలి. ఒక్క 10హెచ్‌పీ మోటరుకు వాడే ట్రాన్స్‌ఫార్మర్ రెండు లేదా మూడు 5 హెచ్‌పీ మోటర్లను వాడవచ్చు. 3,5 హెచ్‌పీ మోటర్లతోనే పంటలకు సరిపడా నీరును అందిస్తుంది. వారికి ఏది పడితే అది మాట్లాడి రైతులను తప్పుదారి పట్టిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే రైతులు నట్టేట మునగాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అందుకు ప్రతి రైతు మంచి చేసే సీఎం కేసీఆర్ వెంటే ఉండేందుకు మొగ్గు చూపుతున్నారు. 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి సీఎం కేసీఆర్, మంత్రి నిరంజన్‌రెడ్డిలను గెలిపించుకుంటాం.

**-తిరుపతయ్య, రైతు, దొడగుంటపల్లి, పెద్దమందడి మండలం**

## మాకు మళ్లీ బాధలు తప్పవు..



తెలంగాణ రాష్ట్రం వచ్చినంక సీఎం కేసీఆర్ సారథ్యంలో వ్యవసాయానికి 24గంటల కరెంట్ ఇస్తున్నడు. అప్పటి నుంచి మేమంతా పగటి పూటనే సేన్లకు నీళ్లు పారిస్తున్నం. రాత్రుళ్లు బ్యాట్రీలు పట్కొని బోర్ల కాడ కావలి కాసే బాధలు తప్పినయ్. గతంల కరెంట్ ఎప్పుడు వస్తదో తెల్వక స్టాటర్ల కాడ కూసునె టోళ్లం. అట్లానే తెల్లారేది. ఉన్న పగటి కరెంట్ కూడా సక్కగ ఇచ్చేటోళ్లు కాదు. కరెంట్ వస్తూ పోతూ ఉంటే తడిచిన భూమే తడిచేది. కొనిసార్లు రాత్రి పూట నీళ్లు కట్టనిక్కె పోయి కొంతమం దికి పురుగు ముట్టింది. కేసీఆర్ మా పాలిట దేవుడిగా నిలిచిండు. ఇప్పుడు రెండు పంటలు సంతోషంగా పండించు కుంటున్నం. కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటిస్తమంటున్నరు. అది ఎందుకూ సరిపోదు. వాళ్లొస్తే మళ్లీ మాకు బాధలు తప్పవు. ఈసారి ఎన్నికల్ల మళ్లీ కేసీఆర్‌కే ఓటేసి ముఖ్యమంత్రిని చేసుకుంటే మమ్మల్ని మరింత మంచిగ చూసుకుంటడు.

**- నాయికి మధు, రైతు, మల్దకల్**

## మల్లా మా బతుకులు ఆగమైతయ్..



మూడుగంటల కరెంటిస్తమంటున్న గీ కాంగ్రెస్ పార్టీ మాకొద్దు. 24గంటల నాణ్యమైన ఉచిత కరెంటిస్తున్న సీఎం కేసీఆర్ పాలనే కావాలి. మేం మంచిగ వ్యవసాయం చేసుకుని బతుకు తుంటే మా జీవితాల్లో చిచ్చుపెట్టేందుకు కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేస్తున్నరు. 5 హెచ్‌పీ మోటర్ పెడితేనే పంటలకు సక్రమంగా నీరు పారదు. అట్లాంటిది 10హెచ్‌పీ మోటర్ పెడితే నీళ్లు సరిపోక పంటలు ఎండిపోతయ్. ఆ మోటర్లు ఒకేసారి వేస్తే ట్రాన్స్‌ఫార్మర్లు కూడా పేల్తయ్. అప్పుడు అన్ని రకాలుగా ఇబ్బందులైతయ్. మల్లా మా బతుకులు ఆగమైతయ్. ఆ పరిస్థితి మాకు అసలే వద్దు.

**- నర్సింహులు, జమ్మిచేడు, గద్వాల మండలం**

## ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందవెడ్తం



10ఎచ్‌పీ మోటర్‌తో మూడుగంటల కరెంటుకు ఎకరం పొలం తడుస్తదని చెప్పిన రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో బొంద పెట్టనిక్కె మేమంతా సిద్ధంగా ఉన్నం. కాంగ్రెస్ పాలనలో కరెంటు సమస్యతో ట్రాన్స్‌పార్మర్లు కాలిపోయి సబ్‌స్టేషన్లకాడ జాగరం చేసిన రోజులెన్నో. రాష్ట్రంలో విద్యుత్ నియంత్రికలు సరిచేస్తూ వందలాది మంది రైతులు చనిపోయినట్లు రోజూ పేపర్లో వచ్చేయి. సాధించుకున్న తెలంగాణలో 24గంటల ఉచిత విద్యుత్‌తో రైతులు ఎంతో సంతోషంగా పంటలు సాగు చేసుకుంటున్నం. గారడి మాటలు నమ్మే పరిస్థితిలో తెలంగాణ రైతాంగం లేరు. విజన్ ఉన్న నాయకుడు కేసీఆర్ చెరువులను పునరుద్ధరించడంతో భూగర్భజలాలు పెరిగి పదేండ్లలో కరువు ఛాయలు లేని రాష్ట్రంగా నిలిచిపోయింది.

**- రామకృష్ణారెడ్డి, తక్కశిల, ఉండవెల్లి మండలం**

## తినే కూటిలో మన్ను పోసుకున్నట్లే..



రైతులకు కేసీఆర్ 24 గంటలు ఉచితంగా కరెంట్ ఇస్తుండు. ఎకరాకు రూ. 10 వేలు రైతుబంధు ఇస్తుండు. కాలం కలిసిరాక ఏమన్నఅయితే రైతు కుటుంబాన్ని ఆదుకో నింకె రైతుబీమా ఇస్తున్నాడు. అందుబాటు ధరల్లో ఉండేటట్ల ఎరువులను సబ్సిడీపై ఇప్పిస్తుండు. ఇసొంటివన్నీ ఇడ్సిపెట్టి కాంగ్రెస్సోళ్ల మాటలు నమ్మితే తినే కూటి లో మన్ను పోసుకున్నట్లే అయితది. మా తాతోళ్ల జమానా నుంచి నాయినోళ్ల జమా నా వరకు అంతా చూసినం కాంగ్రెస్సోళ్లు ఎవుసానికి ఏమేమి చేసిండ్రో. ఇన్ని దినా లు లేనిది ఇప్పుడొచ్చి అవిచేస్తాం.. ఇవి చేస్తామంటే నమ్మనింకె ఎవ్వరూ లేరిక్కడ. మూడు గంటల కరెంట్ ఒక్క మడికి కూడా సరిపోదు. ఎవుసం తెల్సినోళ్లకు తెలుస్తది ఎన్ని ఎకరాలకు ఎన్ని గంటలు పారుతది.. ఎంత హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలన్నది. ఊకెనే మాట్లాడితే సరిపోదు. వాళ్ల మాటలు నమ్మితే ఎవుసం మానేసి ఉప్పరి పనికి పోవాల్సిందే. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే భూమిల నీళ్లు ఉంటాయా.. అందరూ అవే పెట్టుకుంటే ట్రాన్స్‌ఫార్మర్లపైన లోడ్ పడదా.. అవ్వన్నీ మార్చాలంటే మల్ల ప్రాణత్యాగాలు చేసేటట్ల కొట్లాడాల్సిందేనేమో. రైతులు బాగుండడాన్ని చూసి ఓర్వలేక కాంగ్రెస్ ఈ కుట్రలతో మోసం చేసే మాటలు చెబుతుంది. ఈల్ల మాటలు నమ్మితే మళ్లీ పాత కష్టాలను కొని తెచ్చుకున్నట్లే. మంచిగున్న ఎవుసాన్ని చేతులారా నాశనం చేసుకున్నోళ్లమవుతాము. బీఆర్ఎస్ సర్కారు నీళ్లు ఇస్తుంది, ఫ్రీగా 24 గంటల కరెంట్ ఇస్తుంది, తెలివి ఉన్నోళ్లు ఇంత మంచి సౌలత్‌ను విడిచిపెట్టరు. రైతులు వాళ్ల మాటలు నమ్మరు. కేసీఆర్ సారు పాలనలో ఇబ్బంది లేకుండా ఎవుసం నడుస్తుంది. ఈసారి కూడా కేసీఆర్ సారే సీఎం కావాలి.

**- మునిరెడ్డి, ఆరెపల్లి, ఆత్మకూరు**

## సేద్యం సాగదు



రాష్ట్రంలోని రైతులకు ఏమి కావాలో తెలిసిన నాయకుడు సీఎం కేసీఆర్. రాష్ట్రం సిద్ధించిన నాటి నుంచి నేటి వరకు రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాడు. రైతు పెట్టుబడికి రైతుబంధు, రైతు మరణిస్తే రైతుబీమా, 24 గంటల కరెంట్, సాగునీరు ఇచ్చి రైతుల అభ్యున్నతికి తోడ్పాటునందిస్తున్నాడు. నిన్న మొన్న కాంగ్రెసోళ్లు మాట్లాడుతూ రైతులు 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్నారు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే బోరుబావుల్లో నీరు ఇంకిపోతాయి.. మోటర్లు కాలిపోవడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు కూడా పేలిపోతాయి. వ్యవసాయం మీద అవగాహన లేక కాంగ్రెస్ నాయకులు ఏదేదో మాట్లాడుతున్నారు. రైతుల గోస పట్టించుకొని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వస్తే బాగుచేస్తా మనడం విడ్డూరం. తెలంగాణ వచ్చినంకనే రైతులు సేద్యంపై మక్కువ పెంచుకొని వ్యవసాయంపై జీవనం సాగిస్తున్నారు. అలాంటిది ప్రతి రైతు 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవడమంటే వ్యవసాయాన్ని నాశనం చేసుకున్నట్లే. 5హెచ్‌పీ మోటర్లతో ఇప్పుడు సంతోషంగా సేద్యం చేసుకుంటున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ రావాలి కేసీఆర్ సార్ మళ్లీ సీఎం కావాలి. రైతు అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే జరుగుతుంది. అందుకు గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీవైపే ప్రజలు మొగ్గుచూపుతున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుంటారు.

**-రాము రైతు, అయ్యవారిపల్లి, చిన్నంబావి మండలం**

## పొలాల వద్ద పడిగాపులు కాసెటోళ్లు



పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ సరిపోతుందని చెప్పడం సిగ్గుచేటు. తెలంగాణ సమాజాన్ని మోసం చేసేందుకు కుట్ర పూరిత పథకాల తో మళ్లీ ఓట్ల కోసం వస్తున్నారు. గత ప్రభుత్వాలు చేసిన నిర్వాహకంవల్ల కరెంట్ కష్టాలతో అన్నదాతలు ఆత్మహత్యలు చేసు కున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా పొల్లాలోనే నీరు పెట్టేందుకు పడిగాపుల కాసేటోళ్లు. వ్యవసాయ భూముల వద్దనే జీవనం ఉండేదని, కొంత మంది రైతులు పాము కాటుకు గురై చనిపోయారు. కేసీఆర్ రైతులకు 24గంటల కరెంట్ ఇస్తుంటే, కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్డగోలుగా మాట్లాడం తెలంగాణ రైతాంగం పూర్తిగా వ్యతిరేకిస్తుంది. మూడు గంటల కరెంట్ ఇస్తే పంటలు ఎండటం ఖాయం, రైతులు చావడం ఖాయం. అందుకని కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో మట్టి కరిపించి బీఆర్ఎస్‌ను గెలపించుకుందాం. కాంగ్రెస్‌ను నమ్మేది లేదు ఓటుసేది లేదు. రైతులను రాజును చేయాలనకునే కేసీఆర్ సార్‌కే మాఓటు.

**-మాసన్న, రైతు, మామిడిమాడ, ఖిల్లాఘణపురం మండలం**